న్యూస్ఆయన తమరాకారులో ఉన్నారా ?" అని ప్రశ్న !
బస్సుడ్రైవరు " తమరిదా ఆ కారు ?" అని ప్రశ్న !

సర్వమంగళ భద్రేశ్వరుడు దేనికీ ఎవరికీ జవాబు చెప్ప కుండా, తల్లితోకూడాదిగి చక్కాపోయాడు.

దారిలో తల్లి కొడుకుతో " నీవు వెళ్ళిపోయాక, నీవు మన యింట్లో గోడలమీద వ్రాసింది ఏమిటో యని యడిగితే అందఱూ " నిరుద్యోగం, నిరుద్యోగం, నిరుద్యోగం ! అనే చదివారు ఏమిట్రా ? " యని అడిగింది. కొడుకు " అది నా ఆర్డర్ " అన్నాడు.

తల్లి "నీ ఆర్డరైతె ఆర్డరు క్రింద సంతకమూ, హోదా ముద్ర యవన్నీ వేసుకోరా ? పెట్టినాయనా !" అంది. కొడుకు " నెవర్ టూ లేట్ ! ఇప్పుడు వెదుతూనే క్రింద సంతకంచేసి పారేస్తాను, సర్వమంగళ భద్రేశ్వరా ! అని." " తారీఖు ?" "పుట్టిన తేదీ మై లిక్తా హూం !" అన్నాడు. తల్లి " హూం " అన్న కొడుకు ఊపిరికి ఉబ్బిపోతూ " తండ్రీ ! నీది పుట్టినప్పటి నుంచీ అదృష్ట జాతకమేరా ! ఆ తేదీయే, నీ పుట్టిన నక్షత్రమే, నీ సంతకంవెంట, నీ ఆర్డర్ మీద వుండవలసింది ! " అంటూ సంతృప్తితో తన పంచప్రాణాలు విడిచిపెట్టింది.

సర్వమంగళ భద్రేశ్వరుడు మఱి సన్యాసిగా వున్నా, మఱి బస్సు డ్రైవరైనా, మఱి ఆక్షేపణ పెట్టేవారుగాని అటంక పెట్టేవారుగాని ఈ ఈరేడులోకాలా లేరు !

.... .... .... .... ....

## ఐ ర న్ బె ర్తు

మొదటి తరగతి టిక్కెట్టు కొనుక్కుని బెర్తు అనే మెత్తను ప్రత్యేకించుకున్నా, యీ రోజుల్లో లా భ ం లే దు అంతా

"ఎమెర్జెన్సీస్"కు లోబడే అని ముందు చూపున తాపీగా "ఇంటర్" తీసికొని అక్కడకూడా జాగానై జీ యనిపించుకొని మూడో తరగతి పెట్టి దగ్గఱ కొచ్చి—ఇంటర్ తీసికొన్నా చోటు లేదండీ! కాస్త థర్డు క్లాసులో నైనా ఎక్కనివ్వండి! చోటెట్టండి—అంటూ ఎక్కాడు ఏలాగో వోలాగు, ఆశీర్వాదన్.

రైల్లో దీపాల్లేవు. రాత్రి పదిగంటలు. చీకటి కూడాను. స్టేషన్ పవర్ పేట. ఆశీర్వాదన్ లోపల రెక్కి తలుపు మళ్ళీ వేసేసే అంతలో ఇద్దఱు వ్యక్తులు చెక్కలెక్కి గజాలట్టుకుని "తలుపెయ్యకండీ!" యని అంటూ వుంచే, కింది గట్టుమీద నిలబడి మతొకడు "బాబా! అమ్మా! గజాలు వదలమోకండి. గార్డు పచ్చ లాంతరు సూపించేశాడు! చచ్చిపోతారు సుమా గజాలు వదలమోకండి! భద్రం!" అని హెచ్చరిస్తున్నాడు. ఆశీర్వాదన్ "పెట్టెలో చోటులేదు ఎలా లోపలకు వస్తావు?" అన్నాడు. అవతల వాడు "ఏలాగో వస్తాము. రాకపోతే చస్తా ననుకున్నావా? నాతో ఆడమనిషి కూడా వుంది. తలుపు బార్లా తియ్యి తలుపు దగ్గఱలే!" అన్నాడు. బండికి బాగా పాతవాడు "అరే! అక్కడ తుపాకులు లోడ్ చేసి ఉన్నాయి!—పేలాయి అంటే పెట్టిగిట్టి చెక్కల్ ముక్కల్ చూస్కో తలుపు బారు చేస్తివా జోడుగుళ్ళ బారుకాపడ్డది! అన్నాడు ఆశీర్వాదాన్ని ప్లాట్‌ఫారమ్ మీదికి తోసినట్టు తోస్తూ.

· రైలు కూసింది, కదిలింది. ఎక్కి యిద్దఱూ "హరేరామ్! దిగేదానికి లేదు. ఖెక్కేదానికి లేదు, బతికేదానికి లేదు. చచ్చే దానికి లేదు." అని స్వగతం కావించుకు దానివల్ల కొంత బలం కలిగించుకొని ఒక్క నెటు గట్టిగా తలుపు కిచ్చి "తుంచు

తుపాకీ దూ_త్తేరి: లోడ్ గిడ్ హెవడ్ కీ హద్దు" అంటూ చొర బడి "హాహా! అంతా చీకటి! వెళ్లునై" యని అనుకోసాగారు. మిగతా ప్రయాణీకులు, చాలామంది నిద్రలోనైనా ఉన్నారు! నిద్రకు నటిస్తూనైనా వున్నారు. ఏమైనా జరిగే భాగోతం చూస్తూ ఉన్నారనడానికి వీల్లేదు.

ఆశీర్వాదన్ కొత్తవాళ్ళ చొరవకు ఆశ్చర్యపోతూ ఓసారి చీకట్లో చిఱుతపులిలా గుడ్లెళ్లజేసికొని, రైలు వేగిరించిన కొద్దీ మఱి చేసేది లేక లేడిపిల్లలా ఓ మూలకు వొదుకున్నాడు.

ఎక్కిన కొత్తవాళ్ళల్లో మగవాడు ఇంకా దబాయింపుగా ఆ బండీ తడుముతూ ఓ ఇనుప స్తంభం పట్టుకొని—"ఇలా రా" అంటూ, తనతోవున్న ఆడదాన్ని పిలిచి ఈ స్తంభం అసరాని పైకెక్కి ఆ ఇనుప తొట్టిలో తొంగుడు. మళ్ళీ పట్నంలోనే లెగడం. నానిక్కడ కునుకోతా" నన్నాడు.

ఆడది చఱచఱా పైకెక్కిపోయింది. ఆడదాని కేదో యందిస్తూ మగవాడు "జాగర్త" అన్నాడు.

ఎవడో మరో ప్రయాణీకుడు సగం నిద్రగా లేచి "మీరు దొమ్మరి వాళ్ళా? దొంగలా?" యని అడిగాడు.

"ఒలేవు! ఎవరమో తెలియజెప్పే! మన రిజెర్వులో మనం ఉన్నా పంతులుగారికి ఆగ్రహం మెండుగా వుంది!" అన్నాడు సరికొత్తగా రైలెక్కిన మగవాడు. అంతకంటె సరి కొత్తగా రైలెక్కిన ఆడది. అప్పటికప్పుడు ఇనపతొట్టిలో పక్క పఱచుకుని పండుకొని తనమీదనో చంటిపిల్లవాణ్ణి పడేసుకొని పాలిచ్చుకుంటూ వాణ్ణి వో సుతారపు గిల్లు గిల్లింది. ఆ చంటిపిల్ల వాడు "కేరు" మంట "బారు" మంటూ ఏడవసాగాడు. బండి

యావన్మందీ మేలు కొలుపుకుని ఓ ఇరవై అగ్గిపుల్లలు వెలిగించి పసికూనను చూస్తూ " ఈ తొట్టిలో పుట్టలేదు కదా ఇప్పుడు! ఇక్కడ జన్మించలేదు కదా!" అంటూ విస్వేరపోయారు.

తల్లి యంటుంది " లేదు! లేదు! ఎప్పుడూ మాతోటే ఉంటాడు వీడు! వీడు. మాదొర!"—తండ్రి అంటాడు. " మా దొరగారు హౌరానుంచి కేటాయించుకున్న స్థళం ఇది!" అంటూ ఆ ఇనుప తొట్టిమీద యమునయపు లయగా ఓ గుద్దు గుద్దాడు.

ఎక్కడున్నాడో ఆదాకా—ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యతి సరైన్రిజుగా బండిలో వెలిసి టార్చి వేశాడు.

తల్లిదండ్రుల కిద్దఱకూ మొగాల్లో నెత్తురుచుక్క లేదు— టిక్కెట్టెక్క దడుగుతాడో ఆ ఉద్యోగస్థుడు అని—, కాని చంటి వాడు ఊ! ఒకటే చిరునవ్వు బండిలో ఉన్న యందరికీ సరిపడ్డ ప్యాసు తన దగ్గఱున్నట్టుగా. ఊ! ఒకటే చిరునవ్వు!

ఆశీర్వాదన్ తన మూలనుంచి " చిరాయుష్మాన్‌భవ!" అన్నాడు. సిపాయి చేయి తుపాకి మీటనుండి అలా దానంతటదే జారిపోయింది!

.... .... .... .... ....

## భోగరాజు అత్తింటికి

" భోగరాజు " అన్నానని మగమనిషిగా తీసుకోకండి పాఠకులు!—రాజూ యన్నా ఆడమనిషే. అందులోను పద్నాలుగు పదేనేళ్ళ పిల్ల. ప్రథమతః అత్తింటికంపుతూన్నారు " కోచ్ "